జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 7 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 3

## సియంతో ఎస్టి ఎమ్మెల్యే, యంపిలు భేటీ



2 లో...




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి.

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 6, ప్రజా జ్యోతి*

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమధ్యం నివారించవచ్చు, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసి జిల్లాలోని విద్యార్థులందరికీ మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల

మిగతా 2 లో...



## ఘనంగా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ -2025

### ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

*కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి):*

జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్, హేమచంద్రపురం నందు గల పెరేడ్, క్రీడా మైదానం నందు గురువారం జిల్లా పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ –2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ పాల్గొన్నారు. జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు. అనంతరం యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ఫ్లాగ్ ను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ఆటవిడుపు, మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను

మిగతా 2 లో...

## ఐటీడీఏలో 12న జాబ్ మేళా

### ఉపాధి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ
### భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

*భద్రాచలం, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈ నెల 12న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు. ఈ జాబ్ మేళా లో నేరుగా ఉపాధి కోసం యడ్స్, నవత రోడ్డు ట్రాన్స్పోర్టు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీలు, గిరిజన నిరుద్యోగ యువతకు ఐటీసీ ప్రథమం సంస్థ ద్వారా బ్యూటీఫిషికేషన్, ఆసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ శిక్షణ అందిస్తామని రెండు నెలల పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో ఇన్ ఫార్మసీ, పీజీ, బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఆసక్తి గల వారు పూర్తి ధృవీకరణ పత్రాలతో ఐటీడీఏలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో సంప్రదించాలని. అలాగే పూర్తి సమాచారం 55 3179925538, 63020039056 కొరకు ఈ నంబర్స్ కు సంప్రదించగలరు.







## కోతుల వల్ల పల్టీ కొట్టిన ఆటో

*ఇల్లందు, ఫిబ్రవరి 6, ప్రజాజ్యోతి:*

పట్టణంలోని సింగరేణి పాఠశాల సమీపంలో అకస్మాత్తుగా కోతులు అడ్డురావడంతో వాటిని తప్పించబోయి ఆటో పల్టీ కొట్టి డ్రైవర్ కు గాయాలైన ఘటన గురువారం జరిగింది. ఆటో సింగరేణి పాఠశాల సమీపంలోకి వచ్చేసరికి కోతులు ఒక్కసారిగా అడ్డురావడంతో వాటిని తప్పించే క్రమంలో ఆటో పల్టీ కొట్టి డ్రైవర్ కు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించారు. ముఖ్యంగా ఇల్లందు పట్టణంలో కోతుల బెడద అధికంగా ఉందని, ద్విచక్ర, భారీ వాహనాలు ఆ కోతులను తప్పించబోయి గతంలో అనేక ప్రమాదాలు జరిగిన ఘటనలను ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు చొరవచూపి కోతుల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాజ్యోతి

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి.

(మొదటి పేజీ తరువాయి...)

విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగు నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 336,212 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని ఆయన తెలిపారు. వారి అందరికీ మాత్రలు అందించాలని తెలిపారు. ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలి అన్నారు. ప్రజలకు అల్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు మరియు మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 10వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 17వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని, అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలలకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఓ రవిబాబు, మహిళా, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూయ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సియంతో ఎస్టి ఎమ్మెల్యే, యంపిలు భేటీ

**ఇల్లందు, ఫిబ్రవరి 6, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో గురువారం హైదరాబాద్ లో ఎస్టీ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఎంపీ భేటీ అయ్యారు. ముందుగా సీయంకు పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆదివాసి, గిరిజనుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని సీయంను కోరారు. ఆదివాసి ప్రాంతాల్లో రహదారులు, ఇందిరమ్మ ఇల్లు, బోరుబావులు, విద్యుత్తు, పోడు భూముల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయత్ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఇల్లందు, అశ్వారావుపేట, భద్రాచలం, పినపాక, వైరా ఎమ్మెల్యే లు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, మహబూబాబాద్ యంపి పోరిక బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025





(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేసారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, అథ్లెటిక్స్, 5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని సూచించారు. శారీరక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, మానసికోల్లాసానికి ఏర్పాటుచేసిన ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్పోర్ట్స్ మీట్ పేరెడ్ ఏర్పాట్లను అద్భుతంగా నిర్వహించిన అధికారులను అభినందించారు. అనంతరం ముందుగా హోంగార్డ్స్ టీమ్, పాల్వంచ సబ్ డివిజన్ మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎస్పీ ప్రారంభించారు.

## జియం (మార్కెటింగ్)కు ఘన సన్మానం

**ఇల్లందు, ఫిబ్రవరి 6, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థలో ఉద్యోగ విరమణ పొందుతున్న జియం (మార్కెటింగ్) డిఆర్. ప్రసాద్ ను గురువారం ఏరియా జియం విసం కృష్ణయ్య, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ముందుగా జియం (మార్కెటింగ్) డిఆర్. ప్రసాద్ సిహెచ్పి, కోయగూడెం ఓసిని సందర్శించారు. రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గుని రవాణా చేయాలని సూచించారు. అనంతరం ఏరియా జియం మాట్లాడుతూ జియం (మార్కెటింగ్) డిఆర్. ప్రసాద్ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, ఆయన శేష జీవితం సుఖమయంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, ఏజియం (ఐఇడి) యం. గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జివి. మోహనరావు, డిజియం (సివిల్) రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, అధికారులు నాగరాజు నాయక్, దిలీప్ కుమార్, సుధాకర్, కె. రామదాసు, శివ వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**పాల్వంచ, ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నాడు నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఖమ్మం వారి సహకారంతో భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బానోత్ వెంకట్, కళాశాల ప్రిన్సిపల్ రిబ్బన్ కట్ చేసి ఆటల పోటీలను ప్రారంభించడం జరిగినది. ఈ ఆటల పోటీలో మహిళలకు కబడ్డీ, షటిల్, రన్నింగ్, పురుషులకు వాలీబాల్,రన్నింగ్, షటిల్, నిర్వహించి విజేతలకు బహుమతులతో పాటు మెడల్స్ సర్టిఫికెట్, క్రీడా సామాగ్రిలు కూడా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ఓలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంగిరెడ్డి యుగేందర్ రెడ్డి,జె.అబ్రహం, భద్రాద్రి యువసేన ఫౌండర్ భూక్యా వెంకటేశ్వర రావ్,ఎ వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఏకెనామిక్స్ ప్రొఫెసర్, పి. శ్రీనివాస్ రావ్ కళాశాల అధ్యాపకులు, మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## నీతిమాలిన రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ

**టేకులపల్లి, ఫిబ్రవరి 06,ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నీతి మాలిన రాజకీయం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవా నాయక్ విమర్శించారు. గురువారం టేకులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నీతిమాలిన రాజకీయాలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్షపూరితంగా కేసులు వారి ఇష్టం వచ్చినట్టు పెట్టించి పోలీస్ వ్యవస్థను వారి కనుసైగలలో ఉంచుకోలేదా అని ప్రశ్నించారు. గతంలో బిఆర్ఎస్ నాయకులకు అడ్డం వచ్చే కాంగ్రెస్ నాయకులపై చిన్న చిత్తుక కేసులు పెట్టి సంబంధం లేకుండా ఆ పరిధి గాని వాటిపై కూడా రౌడీషీట్ ఓపెన్ చేయించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. ప్రజల కోసం పోరాటం చేసే ఏ పనైనా వారికి నచ్చదని, అలా చేస్తే గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు బనాయించేటోళ్ళని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను దూషించడం, మానుకోవాలని హితవు పలికారు. గత కొన్ని రోజుల క్రితం ఆడ మగ సీడ్ ను రైతులకు పరిచయం చేసిన లక్కినేని సురేందర్ పై రైతులు కేసు పెట్టడం జరిగిందని, అది బిఆర్ఎస్ నేతలు తెలుసుకోవాలని కోరారు. రాజకీయంలో కూడా అన్ని రోజులు బిఆర్ఎస్ పార్టీకే ఉండవని బిఆర్ఎస్ పార్టీ పాలన నచ్చక ప్రజలకు విసుగు వచ్చి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. ఈ గెలుపును ఓర్వలేక నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదని అలా మాట్లాడితే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆరోపించారు. రైతులను ఎవరో ప్రోత్సహించలేదు, ఎవరు భయభ్రాంతులకు గురి చేయలేదు, వారికి నష్టం జరిగింది కాబట్టి ముందుకు వచ్చి వారికి జరిగిన నష్టానికి న్యాయం చేయాలని టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది అని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండల నాయకులు ఇది గణేష్, బుర్ర ధర్మయ్య గౌడ్, పోశాలు, శంకర్, పుణ్య, ఇస్లావత్ రెడ్యా నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.



## చారిత్రాత్మకం కులగణన నిర్ణయం

### రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**జూలూరుపాడు ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి )**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక , విద్య, ఆర్థిక , ఉపాధి , రాజకీయ కులగణన దేశంలోనే ఒక చారిత్రాత్మక నిర్ణయం అని , బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి భట్టి చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ జనాభా గణాంకాలపై కుల గణన చేయటం ఆనందదాయకమని , సర్వే నివేదికను పూర్తి చట్టబద్ధత కల్పించాలని కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రిమండలి అమల్లోకి తెచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు . బీసీ లందరికీ సమాజంలో సముచితమైన స్థానం కల్పించాలన్న ఆలోచన చేసిన ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు . దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో బీసీలు కుల గణన చేయాలని ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదని , రాహుల్ గాంధీ చూసిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి దేశానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు . రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలతో పాటు ,మైనార్టీ వర్గాలకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు . విద్యా , ఉపాధి , రాజకీయాలు అనే తేడా లేకుండా అన్ని రంగాలలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్లను స్వాగతిస్తున్నామని ఆయన అంటూ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యదర్శి సాయి , కొత్తగూడెం ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్ , నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ , యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉస్మాన్ , పాల్వంచ మండల అధ్యక్షులు కట్టా సోమయ్య , జూలూరుపాడు మండల అధ్యక్షులు రామకృష్ణ , చంద్రుగొండ మండల అధ్యక్షులు వై. శివ , ఓబీసీ నాయకులు మెంతులు కృష్ణ , ఓరుగంటి శీను , బీరెల్లి భద్రం , సంగు యాలాద్రి , దావతు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి, సీపీలిస్, సుఖ వ్యాధులపై అవగాహన

*టేకులపల్లి, ఫిబ్రవరి06, ప్రజాజ్యోతి :*




తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్ కి చెందిన సంపూర్ణ సురక్ష కేంద్రంచే గురువారం సులానగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో అడ్వకసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టెప్ హోల్డర్స్ కి,నెట్ వర్క్ ఆపరేటర్స్ కి, కీ పాపులేషన్ కి హెచ్ఐవి ఎయిడ్స్ హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, క్షయ వ్యాధి, సిపిలిస్, సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధుల బా రిన పడకుండా ఉండాలంటే ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా ఉండాలంటే ప్రతి వ్యాధిపై అవగాహన కలిగి క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవర్చుకోవాలని కోరారు. హెచ్ఐవి ప్రధానంగా అసురక్షిత లైంగిక సం బంధాల ద్వారా, కలుషితమైన సూదు లు సిరంజీల ద్వారా, కలుషితమైన రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వా రా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్ట బోయే బిడ్డకు సోకుతుందని ముఖ్యం గా హెచ్ఐవి మానవుని రోగ నిరోధక శక్తి మీద దాడి చేసి రోగ నిరోధక శక్తిని హరించి వేయడం వల్ల మనిషి అనేక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని,మనలో చాలామందికి హె చ్ఐవి స్థితి తెలియదు కాబట్టి ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా చేసే హె చ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చే యించుకొని ఆరోగ్యకరమైన జీవితా న్ని గడపవచ్చు అని తెలిపారు. అలాగే హెచ్ఐవి సోకిన వ్యక్తిని వివక్షపూరితంగా చూడటం చట్టరీత్యా నేరం అని రోగి పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించుకోవడానికి ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది రమణారెడ్డి, డీపీఎం సత్య కుమార్, ఐసీటీసీ కౌన్సిలర్ కే. శ్రీనివాస్, డివిఎస్ఆర్ఐ కౌన్సిలర్ యాకస్వామి, పం చాయతీ కార్యదర్శి పవిత్ర, అంగన్వా డి సూపర్వైజర్ నిర్మల, సంపూర్ణ సుర క్ష మేనేజర్ ప్రియాంక, ప్రమీల కృష్ణ వేణి రచన, జి ఎన్ ఎం లు, ఏఎన్ఎం లు అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు స్వర్ణ ,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో తునికాకు టెండర్లుకి ఆహ్వానించాలి

**– సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు**

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 6(ప్రజాజ్యోతి ):*




భద్రాచలం ఏజెన్సీలో తుని కాకు టెండర్లు ఆహ్వానించి ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడాతూ గిరిజనుల రెండవ పంట ఐనా తునికాకు సేకరణ ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు ఆదాయాన్ని సమకూరుస్తుందని, పిల్లాపాపలతో అడవి బిడ్డలు తునికాకు సేకరించుకొని ఆదాయాన్ని సమకూర్చుకుంటారని అన్నారు. అలాంటి తునకాకు సేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నేటికి కూడా టెండర్లు పిలవలేదని, ఇప్పటికైనా టెండర్లు పిలిచి అదును దాటకముందే ప్రూనింగ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత నాణ్య మైన తునికాకు లభ్యమవుతుందని, పనులు ఆలస్యం కావడం వలన నాణ్యత తగ్గుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణ పై దృష్టి సారించి టెండర్లు పిలిచి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రెడ్డి శివాజీ, సీతారామరాజు, వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంపాటి నాగరాజు విగ్రహాన్నీ ఆవిష్కరించిన గుంపుల రవితేజయూత్ కాంగ్రెస్ నాయకులు

*అశ్వారావుపేట, ఫిబ్రవరి 6, ప్రజాజ్యోతి:*



అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంపుల రవితేజ ప్రధాన అనుచరుడు ఖమ్మంపాటి నాగరాజు ప్రధమ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట, ఇల్లందు నియోజకవర్గాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుంపులు రవితేజ, చేరుకుపల్లి నరేందర్ లు హాజరై నాగరాజు విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బేబినేని వీరన్న, కందుకూరి ప్రశాం త్, జల్లరపు రాకేష్, వాగ్మారి వినోద్, గంటా రాము, సిద్దల వేణు, కొత్తపల్లి శ్రీను, గొడ్డల నాని పాల్గొన్నారు.

# ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

*భద్రాచలం, ఫిబ్రవరి 6(ప్రజాజ్యోతి ):*

భద్రాచలంలో గత కొన్ని రోజులుగా ద్విచక్ర వాహనాలు వేగంగా నడుపుతు పట్టణవాసులను భయభ్రాంతులకుగురి చేస్తున్న ముగ్గురు యువకులను గురువారం పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో పలువురు వాహన చోదకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ వీరి కోసం మూడు రోజులుగా తిరుగుతూ ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీసులు స్టేషన్ తరలించారు.

# స్కూటో టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ వెంకట్ రాజయ్య గెలిపిద్దాం

*టేకులపల్లి,ఫిబ్రవరి 06,ప్రజాజ్యోతి :*



స్కూటో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ వెంకట రాజయ్యను అత్యధిక మె జార్టీతో గెలిపిద్దాం అని స్కూటో జేఏసీ జిల్లా కన్వీనర్ టిఆర్ సింగరేణి డిప్యూ టీ మేనేజర్ సునీల్ గురువారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. న ల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా స్కూల్స్ కాలేజెస్ యూ నివర్సిటీస్ టీచర్స్ ఆర్గనైజేషన్ (స్కూటో) జేఏసీ ప్రకటించింది అని అయన అన్నారు. సేవ్ కాన్సిట్యూషన్, సేవ్ డెమోక్రసీ, సేవ్ గవర్నమెంట్ ఎడ్యుకేషన్ అనే నినాదంతో ముందుకు వెళుతున్నారాని ఆయన తెలిపారు. అందులో భాగంగానే నాలుగు దశాబ్దాలుగా విద్య రంగంలో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తున్నారని ఆయన తెలిపారు. భవిష్యత్తులో విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆయన ముందుకు వెళుతునన్నారని అ యన తెలిపారు. ఉపాధ్యాయునిగా సామాజిక రాజకీయ ఉద్యమకారునిగా రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యమ నేపథ్యం ఉన్న మూడు జిల్లాల ఉపాధ్యాయులకు సుపరిచితుడుగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ వెంక ట్ రాజయ్యకు నిలబడే అవకాశం ఇచ్చి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శాసనమండలికి పంపిస్తే ఉపాధ్యాయుల పక్షాన పోరాటం చేస్తూ అనేక సమస్యలపై శాసనమండలిలో గళం విప్పు న్యాయం చేసే దిశగా వెళ్తారని ఆయన తెలిపారు.

# జటంగి వెంకన్న కుటుంబానికి ఆర్థిక సాయం



*టేకులపల్లి,ఫిబ్రవరి06,ప్రజాజ్యోతి :*

పోలారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో జటంగి వెంకన్న మృతి చెందారు. గురువారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు జట్టంగి వెంకన్న కుటుంబానికి ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ టేకులపల్లి కమిటీ సమక్షంలో 7,550 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మూడు బిచ్చు, నాయకులు కనతాల అన్నాజి, మాడే వెంకటేశ్వర్లు, పోలవరం గ్రామ పంచాయతీ వర్కర్స్ భాను భీముడు, బాదావత్ రమేష్, తాటి ప్రవీణ్, వాంకుడోత్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యకు రూ.1.13 కోట్ల హుండీ ఆదాయం

*భద్రాచలం, ఫిబ్రవరి 6(ప్రజాజ్యోతి ):*

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి రూ.1,13,23, 178 హుండీ ఆదాయం లభించింది. భద్రాచలంలోని రామాలయంలోని చిత్రకూట మండపంలో గురువారం ఆలయంలోని హుండీలను దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి ఆధ్వర్యంలో హుండీలు తెరిచి లెక్కింపు నిర్వహించారు. ఈ సమయంలో రూ.1,13,23, 178 నగాదు, 0.109 గ్రాముల బంగారం, 0.835 గ్రాముల వెండి లభించాయి. అలాగే 298 యుఎస్ డాలర్లు, 155 సింగపూర్ డాలర్లు, యుఏఈ 20 దీనార్స్, 85 ఆస్ట్రేలియా డాలర్లు 45 యూరోలు, 20 కెనడా డాలర్లు లభించాయి. ఈ ఆదాయం 37 రోజుల హుండీలను చివరగా డిసెంబరు 30న లెక్కింపు నిర్వహించారు. అనంతరం గురువారం తెరిచారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రావణ్ కుమార్, పర్యవేక్షులు కత్తి శ్రీనివాస్, లింగాల సాయిబాబా, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

